# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



పటేల్‌నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్మా మీ సమస్యలన్నీ నేను చూసుకుంటా.. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

- సంక్షేమ పథకాలు చేరని ఇల్లు లేదు
- కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ గోల్నాక, నవంబర్ 7 : బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం లభించిందని, కుల వృత్తులకు పూర్వవైభవం దొరికిందని అంబర్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్‌లోని జైస్వాల్‌గార్డెన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మద్దతుగా వెంటరాగా ఆయన ప్రతి గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కావాలంటూ మరోసారి బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. జైస్వాల్‌గార్డెన్‌లో ఇంటింటికీ వెళ్తుంటే బ్రహ్మాండంగా స్పందన లభిస్తున్నదన్నారు. మహిళలు హారతులు ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని ముక్త కంఠంతో చెప్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి రోజు వందల మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కాలేరు తెలిపారు. నియోజకవర్గంలో తమ పార్టీకి పోటీ ఎవరున్నారనేది ఆలోచించడం లేదని అన్నారు. తమకు దరిదాపుల్లో ఏ ప్రతిపక్ష పార్టీ లేదని ఆయన చెప్పారు.

**ఫెవికోల్ చాంపియన్ క్లబ్ గోల్నాక డివిజన్ ప్రతినిధులు 50 మంది బీఆర్ఎస్‌లో చేరిక....**

గోల్నాక డివిజన్‌కు చెందిన ఫెవికోల్ ఛాంపియన్ క్లబ్ (కార్పెంటర్స్ అసోసియేషన్) ప్రతినిధులు 50 మంది మంగళవారం బీఆర్ఎస్ పా ర్టీలో చేరారు. అసోసిషన్ అధ్యక్షుడు పులిమామిడి శ్రీహ రి నేతృత్వంలో వజ్రో జు వెంక ట్, మంచాళ్ల యాదగిరి, ఎన్.వేణు, పులిమామిడి కోటిచారి, డి. లక్ష్మణ్ తదితరులతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే కా లేరు వెంకటేశ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**అంబర్‌పేట డివిజన్‌లో ...**

అంబర్‌పేట డివిజన్‌లోని పటేల్‌బాడ, ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాలలో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అడుగడుగునా కాలేరుకు ఘన స్వాగతం లభించింది. బంగారు తెలంగాణ సాధనకు కట్టుబడి పని చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కాలేరు వెంకటేశ్ ఓటర్లను కోరారు. తాము అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమాభివృద్ధి పథకాలను వివరించారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మహిళలు...**

అంబర్‌పేట కార్పొరేటర్ ఇ. విజయ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు హేమలత, లక్ష్మి, అన్నపూర్ణ, మాధవి, పద్మ వారి అనుచరులు 500 మంది ప్రేంనగర్ గ్రీన్‌లాండ్ గల్లీలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




జైస్వాల్‌గార్డెన్‌కాలనీలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న కాలేరు వెంకటేశ్




అంబర్‌పేటలో దండం పెట్టి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్



ప్రేంనగర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మహిళా నేతలతో మాట్లాడుతున్న కాలేరు వెంకటేశ్



బాగ్అంబర్‌పేట డివిజన్ సాయిమధురానగర్‌లో కాలేరు తరఫున ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి



నందనవనం కాలనీలో కాలేరు వెంకటేశ్ తరఫున ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆయన సతీమణి, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, బీఆర్ఎస్ మహిళా నేతలు

## అసెంబ్లీ ఎన్నికల సమన్వయకర్తగా కె. పద్మావతిడీపీరెడ్డి నియామకం



కె.పద్మావతిడీపీరెడ్డికి నియామకపు పత్రాన్ని అందజేస్తున్న కాలేరు వెంకటేశ్, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి గంద్ర మోహన్‌రావు

అంబర్‌పేట, నవంబర్ 7: అంబర్‌పేట నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల సమన్వయకర్తగా బాగ్అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె. పద్మావతిడీపీరెడ్డిని నియమించారు. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఉత్తర్వులు ఇచ్చారు. అట్టి ఉత్తర్వులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి గంద్ర మోహన్‌రావు మంగళవారం ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు కె. దుర్గాప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంగళ వారం రెండు నామినేషన్లు ..

అంబర్‌పేట, నవంబర్ 7 : అంబర్‌పేట నియోజకవర్గంలో ఐదో రోజు మంగళవారం రెండు నా మినేషన్లు దాఖలయ్యాయి. ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి నల్లా విజయ్‌కుమార్, బహుజన సమాజ్ పార్టీ నుంచి అన్వర్‌ఖాన్ నామినేషన్ వేశారు. తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి అపర్ణకు అందజేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థికే పట్టం కట్టాలి



అంబర్‌పేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌తోనే సాధ్యమని గోల్నాక డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు భరత్‌రాజ్ ముదిరాజ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని కోరుతూ గోల్నాక డివిజన్‌లోని సుందర్‌నగర్, శ్యామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కాలేరు రాజు, లక్ష్మీముదిరాజ్, బాల్‌రాజు, బక్కయ్య, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. **– కాచిగూడ, నవంబర్ 7**

## రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

కాచిగూడ, నవంబర్ 7: రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధురాలు(60)విద్యానగర్–జమై ఉస్మానియా రైల్వేస్టేషన్‌ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతిరాలి ఒంటిపై ఎరుపు రంగు చీర,ఆకుపచ్చ రంగు జాకెట్ ధరించి, ఎత్తు 5.2 ఉన్నటు తెలిపారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలని తెలిపారు.

## క్షణికావేశంలో దాడి.. వ్యక్తి మృతి

గోల్నాక, నవంబర్ 7: తలపై కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన అంబర్‌పే పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. బాపునగర్‌కు చెందిన శ్రీనివాస్‌రాజు(33)ప్రైవేటు ఉద్యోగి కాగా.. ఆయన మొదటి భార్య చని పోగా రెండో వివాహం చేసుకున్నాడు. రెండవ భార్య ఉండగానే గత ఏడాది అదే ప్రాంతానికి చెందిన మౌనిక అనే యువతిని రెండో భార్య అంగీకారంతో మూడో వివాహం చేసుకున్నాడు. అయితే అదే ప్రాంతంలో ఉంటున్న మౌనిక మేన మేమ పుష్ప రాజుతో గత సోమవారం రాత్రి 8 గంటల సమయంతో స్వల్ప వివాదం జరిగింది.. మాటా మాటా పెరగడంతో వారించడానికి ప్రయత్నించిన పుష్పరాజు భార్యపై శ్రీనివాస్ చేయి చేసుకున్నాడు. దీంతో పుష్పరాజు అక్కడే ఉన్న కర్రతో శ్రీనివాస్‌రాజుపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయాలైన కాగా శ్రీనివాస్ రాజును ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీనివాస్ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.